www.prajasakti.com

ప్రజాశక్తి


శనివారం 5 నవంబరు 2022

5

ఏలూరు



ఎంఎల్‌ఎ ఎలిజాచే ఆసుపత్రి పనుల పరిశీలన



ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడిలో వంద పడకల ఆసుపత్రి పనులను ఎంఎల్‌ఎ ఉన్నమట్ల ఎలిజా శుక్రవారం పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనులు శ్లాబ్ దశకు చేరుకున్నాయి. దానికి సంబంధించిన వివరాలను ఎంఎల్‌ఎ అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేసి వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. చింతలపూడి ప్రజల చిరకాల కోరిక త్వరలోనే నెరవేర్చి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ జానకీరెడ్డి, మిర్యాల దిలీప్, కొప్పుల నాగు తదితరులు పాల్గొన్నారు.

'కొల్లేరు'లో రెగ్యులేటర్లు కట్టేనా..!

- రూ.412 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటనలే
- మూడుచోట్ల రెగ్యులేటర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు
- ఇప్పటికీ కనీసం శంకుస్థాపన చేయని పరిస్థితి
- కొల్లేరులోకి ఎగదన్నుతున్న ఉప్పు నీరు
- కాగితాలు.. మాటల్లోనే కొల్లేరు పర్యాటక అభివృద్ధి



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

'కొల్లేరును అభివృద్ధి చేస్తాం.. అక్కడి ప్రజలను ఆదుకుంటాం. కొల్లేరు కలుషితం కాకుండా రెగ్యులేటర్ల నిర్మాణం చేపడతాం' అని ప్రభుత్వం చెబుతున్న మాటలు కాగితాలకే పరిమితమయ్యాయి. కొల్లేరులో అతిముఖ్యమైన రెగ్యులేటర్ల నిర్మాణంపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. సముద్రపు ఉప్పునీరు కొల్లేరుకు ఎగదన్నడంతో కొల్లేరు సరస్సు కాలుష్యకారకంగా మారుతోంది. మత్స్య జాతులు సైతం అంతరించిపోతున్నాయి. దీంతో రెగ్యులేటర్ల నిర్మాణంతో ఉప్పునీరు కొల్లేరులోకి రాకుండా అడ్డుకునేందుకు ప్రణాళికలు తయారు చేశారు. రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టేస్తున్నామంటూ వైసిపి ప్రభుత్వం మూడేళ్లుగా ఊరిస్తూనే ఉంది. ఇప్పటి వరకూ కనీసం శంకుస్థాపన సైతం చేయకపోవడం గమనార్హం. ఆకివీడు మండలం దుంపగడప, మొగల్తూరు మండలం పడితడక, కృష్ణా జిల్లాలోని మోళ్లపర్రు సమీపాన మొత్తం మూడు రెగ్యులేటర్లు నిర్మించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం రూ.412 కోట్ల నిధులకు సంబంధించి ఉత్తర్వులు సైతం జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకూ పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఈ ఏడాది మే 16న గణపవరంలో జరిగిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి జూన్‌లో రెగ్యులేటర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. స్వయంగా సిఎం ప్రకటించినప్పటికీ రెగ్యులేటర్ల నిర్మాణం అతీగతీ లేకుండా పోయింది. వైసిపి అధికారంలోకొచ్చి మూడేళ్లు దాటిపోయింది. అయినప్పటికీ రెగ్యులేటర్ల నిర్మాణం మాత్రం కాగితాలకే పరిమితమైంది. కొల్లేరుకు సంబంధించిన ఏ హామీనీ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదు.

కొల్లేరులో అభివృది ఏదీ..?

కొల్లేరును పర్యాటక రంగంలో అభివృద్ధి చేయనున్నట్లు ప్రభుత్వం నుంచి అధికారుల వరకూ ప్రకటనలు గుప్పించడం మినహా కార్యాచరణ మాత్రం లేకుండాపోయింది. 2006లో 'ఆపరేషన్ కొల్లేరు' పేరుతో చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి పేల్చేశారు. జిరాయతీ భూముల్లోని చేపల చెరువులను సైతం ధ్వంసం చేసేశారు. ఏఒక్క రైతుకూ పరిహారం మాత్రం ఇవ్వలేదు. అప్పటి నుంచి కొల్లేరు ప్రాంత ప్రజలు వలస పక్షుల్లా మారి బతుకులు నెట్టుకొస్తున్నారు. కొల్లేరును పర్యాటక రంగంలో అభివృద్ధి చేసేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయి. కేరళ తరహాలో బోటు ప్రయాణాలు వంటి ఏర్పాటు చేయడం, ఆటపాక పక్షుల కేంద్రాన్ని మరింతగా తీర్చిదిద్దడం, రిసార్టులు ఏర్పాటు చేయడం వంటివి చేస్తే కొల్లేరు పర్యాటక రంగంలో అభివృద్ధి చెందే అవకాశం ఉంది. అది జరిగితే స్థానిక ప్రజానీకానికి ఉపాధి దొరుకుతోంది. ప్రభుత్వం మాటల్లో తప్ప చేతల్లో కొల్లేరును పట్టించుకోని పరిస్థితి నెలకొంది. అదే సమయంలో ధ్వంసం చేసిన జిరాయతీ భూములను అప్పగించాలని, కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలనే డిమాండ్లపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. భూముల రీసర్వే నిర్వహించి కొల్లేరులో జిరాయతీ భూములను అక్కడి ప్రజలకు అప్పగిస్తామని చెబుతున్నప్పటికీ చేతల్లో మాత్రం అడుగు ముందుకు పడటం లేదు. ప్రభుత్వం రీసర్వే నిర్వహిస్తే పది వేల ఎకరాల భూమి రైతులకు అందనున్నట్లు స్థానిక ప్రజానీకం చెబుతున్నారు. రెగ్యుటేర్ల నిర్మాణం నుంచి పర్యాటక అభివృద్ధి, భూముల రీసర్వే ఏ ఒక్కటీ ప్రభుత్వం చేపట్టకుండా కాలయాపన చేస్తోంది. కొల్లేరు నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులు సైతం అదిగో.. ఇదిగో అనడం మినహా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారనే విమర్శలు విన్పిస్తున్నాయి



పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్, జిల్లా అధికారులు

పొగాకు వాడకంతో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలి


కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

పొగాకు వాడకం వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని గౌతమి సమావేశ మందిరంలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన ఎన్‌టిసిపి జిల్లాస్థాయి సమన్వయ కమిటీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆన్ ఐఎల్‌ఎల్‌ఐసిఐటి ట్రేడ్ ఆఫ్ టుబాకో ఓరియంటేషన్ లైన్ డిపార్ట్‌మెంట్స్ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ కోత్ప-2003 చట్టాలను సమర్ధవంతంగా అమలయ్యేలా చూడాలన్నారు. పొగాకు వాడకం ద్వారా వచ్చే భయంకరమైన వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడానికి అధికారులు జిల్లా, మండలస్థాయి కమిటీల ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పబ్లిక్ స్థలాల్లో సిగరెట్ కాల్చడం చట్టప్రకారం నిషేధించామని, దీనిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ స్థలాల్లో పొగ తాగిన వారికి రూ.200 వరకు పెనాల్టీ వసూలు చేయడానికి ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నాయని, వీటిని కఠినంగా అమలు చేయాలని చెప్పారు. ప్రతి కళాశాల, స్కూళ్లకు 100 గజాల పరిధిలో పొగాకు అమ్మే షాపులు ఉండరాదన్నారు. జిల్లాకు సంబంధించి జంగారెడ్డిగూడెంలో టుబాకో ఉత్పత్తులు తయారుచేసే కేంద్రం ఉందని, వీటిలో పనిచేసే వారు వ్యాధుల బారినపడే అవకాశం ఉన్నందున జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ క్యాంపు నిర్వహించి పరీక్షలు చేయించాలని, సచివాలయాల మహిళా పోలీసులు పొగాకు నియంత్రణపై అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు మున్సిపాల్టీ పరిధిలోను, మండలాల పరిధిలోను ప్రతినెలా పొగాకు నియంత్రణపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. సమావేశానికి ముందు ఎన్‌టిసిపి స్టేట్ లీగల్ కన్సల్టెంట్ పుట్టి శివ, పొగాకు నియంత్రణకు సంబంధించిన కోత్ప -2003 చట్టాలను గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా ఎఎస్‌పి చక్రవర్తి, ఎన్‌సిడిపిఆర్‌బిఎస్‌కె ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్.మానస, జెడ్‌పి సిఇఒ రవిబాబు, డిఇఒ గంగాభవాని, వ్యవసాయ శాఖ శాఖ జెడి రామకృష్ణ, మెడికల్ అండ్ హెల్త్ డిఐఒ నాగేశ్వరరావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వెంకటరమణ, ఎక్సైజ్ ఇఎస్‌ఐ పి.రాధాకృష్ణ, కమర్షియల్ ట్యాక్స్ ఎసి ఎన్.జగదీశ్వరయ్య, సిఆర్ రెడ్డి కాలేజీ ప్రిన్సిపల్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

పదో తేదీ వరకూ క్రీడాకారుల ఎంపిక

సిఎం ప్రైజ్ మనీ టోర్నమెంట్లో భాగంగా జిల్లాలో శాసనసభ నియోజకవర్గాలస్థాయి క్రీడాకారుల ఎంపిక ఈ నెల 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగనన్న క్రీడా సంబరాలు లోగోను, గోడప్రతులను ఆయన శుక్రవారం అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడా విభాగాల్లో క్రీడాకారుల ఎంపికలు జరుగుతాయన్నారు. ఈ నెల 4న బుట్టాయగూడెం మండలం ములగలంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లోను, ఈ నెల 6న ఏలూరులో అల్లూరి సీతారామరాజు స్టేడియంలోను, చింతలపూడి మండలం ప్రగడవరం జెడ్‌పి హైస్కూల్‌లోను, 8న నూజివీడు డిఎఆర్ కళాశాల, దెందులూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లోను, 9న కైకలూరులోని వైవిఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలోనూ, 10న గణపవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లోను ఎంపికలు జరుగుతాయని అన్నారు. క్రీడాకారుల ఎంపికలో పాల్గొనదలచినవారు విలేజ్ జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌లో తమ పేరు నమోదు చేసుకుని ఉండాలన్నారు. నియోజకవర్గ స్థాయి పోటీల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి పోటీలకు, జిల్లాలో ప్రథమ స్థానం పొందిన క్రీడాకారులు, జట్లను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనపరచిన వారిని ఎంపిక చేసి జిల్లా పేరు ప్రతిష్టలను నిలిపేలా శిక్షణ ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో సెట్‌వెల్ సిఇఒ ఎమ్‌డి.మెహ్రాజ్, స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వినాయక ప్రసాద్, చీఫ్ కోచ్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

అమూల్‌తో పాడి రైతులకు మేలు


ప్రజాశక్తి - టి.నరసాపురం

అమూల్ పాల కేంద్రాల ఏర్పాటుతో పాడి రైతులకు మేలు చేకూరుతుందని కె.జగ్గవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి మధు అన్నారు. మండలంలోని కె.జగ్గవరంలో జగనన్న పాలవెల్లువలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన అమూల్ పాల కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం కేతవరం సర్పంచి తడికలపూడి శివ మాధవి కిషోర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధు మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో అమూల్ పాల కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కేంద్రాలు సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. దళారుల ప్రమేయం లేకుండా పాడి రైతుల సొమ్ము నేరుగా పారదర్శకంగా వారి ఖాతాల్లో జమ చేస్తారన్నారు. కార్యక్రమంలో కె.జగ్గవరం సొసైటీ సిఇఒ తనగాల వీరవెంకయ్య, ఎంపిటిసి బొడ్డపాటి రాంబాబు, వెలిది రాంబాబు, ఎస్.నాగేశ్వరరావు, బర్రె రవిబాబు, పరసా రాజ్‌కుమార్, బర్రె విజయ్ పాల్గొన్నారు.

పునరావాస కాలనీల్లో వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

పోలవరం పునరావాస కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తహశీల్దార్ ఎస్ఎస్.శాంతి తెలిపారు. శుక్రవారం మండలంలోని ముప్పినవారిగూడెం సమీపంలో చిగురుమామిడి, చిగురుమామిడి కాలనీ, శ్రీరామపురం నిర్వాసితుల కోసం నిర్మించిన పునరావాస కాలనీని ఆమె సందర్శించారు. గత నెల 25న తనకు అందిన వినతిపై పునరావాస కాలనీలో మౌలిక వసతులు, సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం మండల అధ్యక్షులు కారం భాస్కర్ మాట్లాడుతూ పునరావాస కాలనీలో మూడు గ్రామాలకు ఒక్కటే వాటర్ ట్యాంక్ ఉందన్నారు. గ్రామాలవారీగా వాటర్ ట్యాంక్ నిర్మించాలన్నారు. కాలనీలో అంగన్వాడీ కేంద్రం, పాఠశాల భవనాలు, దేవాలయాలు, కమ్యూనిటీ హాల్, దుకాణాలు, ప్రభుత్వ భవనాలు వంటివి గ్రామాల వారీగా ఇంకా నిర్మాణం చేపట్టలేదన్నారు. చిన్నపాటి వర్షానికి పొలాల నుండి వరద నీరు ఇళ్ల మధ్యకు చేరి నిలిపోతుందని, తక్షణమే కాలనీ చుట్టూ డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో కురిసిన వర్షాలకు సెప్టిక్ ట్యాంకులు నిండిపోయి మరుగుదొడ్లు నిరూపయోగంగా ఉన్నాయన్నారు. నిర్వాసితులు రేషన్ బియ్యం కోసం 80 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందన్నారు. శ్మశానవాటిక స్థలాలు, పశుగ్రాసం కోసం భూమిని కేటాయించ లేదని అన్నారు. దీనిపై తహశీల్దార్ శాంతి నిర్వాసితులతో మాట్లాడుతూ పునరావాస కాలనీలో సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటనాగవరం విఆర్ఒ పి.నాగేశ్వరరావు, నిర్వాసితులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



పంట కోత ప్రయోగం దిగుబడిని పరిశీలిస్తున్న భీమడోలు వ్యవసాయాధికారి

వరి కోతలు ప్రారంభం

ప్రజాశక్తి - భీమడోలు

మండలంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం విత్తనాల కోసం ప్రత్యేకించిన పొలాల్లో కోతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలో పంట కోత ప్రయోగాలు ప్రారంభించామని భీమడోలు వ్యవసాయాధికారి ఉషారాణి, సహాయ గణాంక అధికారి కె.గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా పంట కోత ప్రయోగం నిర్వహిస్తున్న సూరప్పగూడెం గ్రామాన్ని వారు శుక్రవారం సందర్శించారు. పంట కోత ప్రయోగం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 14 రైతు భరోసా కేంద్రాల పరిధిలోని 32 వ్యవసాయ క్షేత్రాల్లో పంట కోత ప్రయోగాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక్కడ నిర్వహించిన కార్యక్రమంలో ధాన్యం దిగుబడిని పరిశీలించగా ఎకరం ఒక్కింటికి 34 బస్తాల చొప్పున దిగుబడి వచ్చిందన్నారు. అధిక శాతం రైతులు ఎంటియు 1121, స్వర్ణ 7209 రకాలను సాగు చేశారన్నారు. పంటకోత ప్రయోగాల ఆధారంగా మండల పరిధిలో ధాన్యం దిగుబడి అంచనా తయారు చేస్తామని వారి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ గ్రామ సహాయకులు షైలు భాను, పలువురు రైతులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్ తనిఖీలు




తనిఖీలు నిర్వహిస్తున్న జెసి అరుణ్‌బాబు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ఇన్‌ఛార్జి పిఒ అరుణ్‌బాబు శుక్రవారం మండలంలో పర్యటించి తనిఖీలు చేశారు. పులిరామన్నగూడెం ఆసుపత్రిని తనిఖీ చేశారు. నూతన సచివాలయాన్ని పరిశీలించారు. అనంతరం ముంజులూరులోని పాఠశాలను పరిశీలించారు. ఏజెన్సీ ప్రాంతంలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న ముంజులూరు వాటర్ ఫాల్స్‌ను సందర్శించారు. కన్నాపురం రోడ్డులోనీ అల్లికాలువ వద్ద నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.

మాజీ సర్పంచి ఆత్మహత్యాయత్నం

వైసిపి నేతల వేధింపులే కారణం!



శ్రీనివాస్ నాయక్‌ను పరామర్శిస్తున్న నేతలు

ప్రజాశక్తి - నూజివీడు

టిడిపికి చెందిన మాజీ సర్పంచి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని బత్తులవారిగూడెంలో కలకలం సృష్టించింది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచి భూక్య శ్రీనివాసు నాయక్ శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సమీపంలోని వారు 108 అంబులెన్స్‌లో బాధితుడిని నూజివీడు ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న బాధితుడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ బత్తులవారిగూడెం గ్రామంలో వైసిపి నేత మందాడి శంకరం తనను అనేక విధాలుగా వేధిస్తున్నారని, తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. ఎప్పుడైనా తనను చంపేస్తానని శంకరం బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ సిఐ ఆర్.అంకబాబు నూజివీడు ఏరియా ఆసుపత్రికి చేరుకొని బాధితుడిని పరామర్శించారు. శ్రీనివాస్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ అంకబాబు తెలిపారు.

ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లు సహకరించాలి

ట్రాఫిక్ సిఐ దుర్గాప్రసాద్, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ విజయరాజు



మాట్లాడుతున్న సిఐ దుర్గా ప్రసాద్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లు తమకు సహకరించాలని ఏలూరు ట్రాఫిక్ సిఐ దుర్గాప్రసాద్, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ విజయరాజు కోరారు. ఏలూరు ఆటో యూనియన్ ప్రథమ మహాసభ స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన దుర్గాప్రసాద్, విజయరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ఆటో డ్రైవర్లు సహకరించాలని కోరారు. ఆటోలను రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా నిలపకూడదని, పరిమితికి మించిన ప్యాసింజర్లను అనుమతించకరాదని సూచించారు. ఆటోలను వేగంగా నడపకూడదన్నారు. జాతీయ రహదారిపై ఆటోలను నడపకూడదని, ఆటో డ్రైవింగ్ చేసే సమయంలో ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామకృష్ణ

వ్యకాస రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం పిలుపు

ప్రజాశక్తి - ఏలూరు

జంగారెడ్డిగూడెంలో వచ్చే నెల 8, 9, 10 తేదీల్లో జరగనున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం పిలుపునిచ్చింది. సమావేశం శుక్రవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు, పేదల సమస్యలపై వ్యకాస నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. రైతాంగ ఉద్యమాలకు సంఘీభావం తెలుపుతూ వాళ్ల పోరాటాల్లో సంపూర్ణ మద్దతునిస్తూ, కార్మికుల ఐక్యతను చాటుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై సాగుతున్న పోరాటాలకు మద్దతు పలుకుతుందన్నారు. సంఘం 29వ రాష్ట్ర మహాసభ డిసెంబర్ 8, 9, 10 తేదీల్లో పశ్చిమ ఏజెన్సీ ముఖద్వారమైన జంగారెడ్డిగూడెంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభ జయప్రదానికి అంతా సహకరించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర మహాసభ ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశామని, ఆహ్వాన సంఘం ఆధ్వర్యాన ప్రచార కార్యక్రమాలు సాగుతున్నాయని చెప్పారు. మహాసభకు ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ బృందాకరత్, సంఘం జాతీయ అధ్యక్ష కార్యదర్శులు ఎ.విజయ రాఘవన్, బి.వెంకట్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొంటారని తెలిపారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా సామాజిక న్యాయం కోసం భూమి లేని పేదలకు భూమి పంచాలనే నేపథ్యంతో ఈ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రవి, తామా ముత్యాలమ్మ, పి.మురళి, సహాయ కార్యదర్శులు టి.సత్యనారాయణ, ఎం.సుధారాణి, ఆర్.డానియేలు, నేత ఎ.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: ఎంపిడిఒ



మాట్లాడుతున్న ఎంపిడిఒ తిరుపతిస్వామి

ప్రజాశక్తి - టి.నరసాపురం

గ్రామస్థాయిలో లేఅవుట్‌లలో గృహనిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపిడిఒ ఎన్.తిరుపతిస్వామి తెలిపారు. మండలంలోని బొర్రంపాలెం, తిరుమలదేవిపేట, ఏపిగుంట, కేతవరం గ్రామాల్లో జగనన్న గృహనిర్మాణ లబ్ధిదారులతో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. లబ్ధిదారులు వెంటనే గృహనిర్మాణ పనులు చేపట్టాలన్నారు. జగనన్న కాలనీల్లో తాగునీటి సౌకర్యం, సిమెంటు రోడ్లు, డ్రెయినేజీ వంటి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించనున్నట్లు చెప్పారు.

తోటి విద్యార్థుల దాడిలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

వారంతా ఒకే కళాశాలలో చదువుతున్న ఇంజినీరింగ్ విద్యార్థులు. అందరూ దూరప్రాంతాల నుంచి వచ్చి హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నవారే. అయితే కలిసిమెలిసి ఉండాల్సిన వారు రౌడీల్లా వ్యవహరించి ప్రేమ వ్యవహారంలో తోటి విద్యార్థిపై కర్రలతో, ఇస్త్రీ పెట్టెతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. ఈ సంఘటనతో ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం నివ్వెరపోయింది. చివరకు ఆ ఐదుగురు విద్యార్థులను సస్పెండ్ చేశారు. దీనికి సంబంధించి భీమవరం టూటౌన్ సిఐ కృష్ణకుమార్ తెలిపిన వివరాల ప్రకారం. నరసన్నపేటకు చెందిన బోయిన అంకిత్ అనే విద్యార్థి ప్రముఖ కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతూ చిన అమిరంలోని నరేష్ హాస్టల్‌లో ఉంటున్నాడు. అయితే అదే కళాశాలకు చెందిన ప్రవీణ్, ప్రేమ్, స్వరూప్, నీరజ్ నలుగురు విద్యార్థులు కూడా హాస్టల్‌లో ఉంటున్నారు. వీరి మధ్య ఒక యువతి గురించి విభేదాలు తలెత్తాయి. దీంతో ఈ నెల 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రవీణ్, ప్రేమ్, స్వరూప్, నీరజ్ అంకిత్ వద్దకు వెళ్లి కర్రలతో దాడి చేసి, ఇస్త్రీ పెట్టెతో కాల్చి గాయపర్చారు. తీవ్ర గాయాలతో ఉన్న అంకిత్‌ను తోటి విద్యార్థులు భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందించారు. దీనిపై సమాచారం అందుకున్న టూటౌన్ సిఐ కృష్ణకుమార్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీనిపై జిల్లా ఎస్‌పి రవిప్రకాష్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ నలుగురు విద్యార్థులపై 307 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్‌సి తెలిపారు. కళాశాల యాజమాన్యం కూడా ఐదుగురు విద్యార్థులను సస్పెండ్ చేసినట్లు ప్రకటించినట్లు సమాచారం.

ప్రజాశక్తి
www.prajasakti.com

వెంకటేశ్వరరావుకు ఉత్తమ సేవా అవార్డు

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి అగ్నిమాపక అధికారి జి.వెంకటేశ్వరావుకు ఉత్తమ సేవా పతకం లభించింది. 1993 బ్యాచ్‌కి చెందిన వెంకటేశ్వరావు ఏలూరులో లీడింగ్ ఫైర్‌మెన్‌గా పనిచేసి చింతలపూడి మండలానికి ఉద్యోగోన్నతిపై ఎఎస్ఎఫ్‌గా వచ్చారు. రాష్ట్రస్థాయిలో వెంకటేశ్వరరావుకు ఉత్తమ సేవా పతకం లభించినందుకు వెంకటేశ్వరరావును ఉన్నతాధికారులు అభినందిస్తున్నారు.

కార్పొరేటర్ భర్తపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు ఒకటో డివిజన్‌లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో కార్పొరేటర్ భర్త సత్తిబాబు వార్డు వాలంటీర్‌ను కొట్టడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఒకటో డివిజన్‌లో జరుగుతున్నప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారని కార్పొరేటర్ భర్త సత్తిబాబు వాలంటీర్‌పై చేయి చేసుకున్నారన్నారు. దాడి చేయడమే కాకుండా వాలంటీర్ నివసిస్తున్న ఎస్‌సి కాలనీలోని అతని ఇంటికి వెళ్లి గొడవ చేశారన్నారు. వాలం టీర్‌పై దాడి చేసిన కార్పొరేటర్ భర్త సత్తిబాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పలువురికి సత్కారం

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

వైఎస్ఆర్ ఎచీవ్‌మెంట్ అవార్డు గ్రహీత గిరిజన జీడిగింజల ఉత్పత్తిదారుల సిఇఒ సోదెం ముక్కయ్యను, బుట్టాయగూడెం పోలీస్ సిబ్బందిని, జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన వి.రమ్యను బుట్టాయగూడెం ప్రెస్‌క్లబ్, విద్యారోహిణి పబ్లిక్ స్కూల్, ఆర్ఎంపి వైద్యులు కలిసి శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపిడిఒ కె.వాణి, జెడ్‌పిటిసి సభ్యులు ముడియం రామతులసి, ఎంపిపి కారం రమణ, సర్పంచి తెల్లం వెంకాయమ్మ మాట్లాడుతూ మారుమూల గ్రామమైన గురుగుమిల్లిలో జీడిగింజల ఫ్యాక్టరీని స్థాపించడమే కాకుండా రాష్ట్రస్థాయిలో వైఎస్ఆర్ ఎచీవ్‌మెంట్ అవార్డు సోదం ముక్కయ్యను అభినందించారు. ముక్కయ్య కృషిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా భార్య పిల్లలకు దూరంగా ఉంటూ శాంతి భద్రతలను కాపాడుతూ అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసులను అభినందించారు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన విద్యారోహిణి స్కూల్ విద్యార్థిని వి.రమ్యకు అభినందనలు తెలిపారు.

వ్యాధుల పట్ల ఆశావర్కర్లకు అవగాహన

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశావర్కర్లకు వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి.సంతోష్‌నాయుడు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంతోష్‌నాయుడు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఇంటింటా సర్వేలో నోటి, కంటి సంబంధిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దంతాలు, నాలుక సంబంధిత వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి డిసెంబరు ఐదో తేదీ వరకు కుష్టు వ్యాధిపై శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

డ్రైడేతో దోమల నివారణ

ప్రజాశక్తి - గణపవరం

గ్రామాల్లో వారానికి ఒకరోజు డ్రై డే పాటించడం వల్ల దోమలను నివారించవచ్చని కాశిపాడు గ్రామ సర్పంచి కోట నాగేశ్వరరావు అన్నారు. గణపవరంలో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే డ్రైడేలో ఆయన పాల్గొని మాట్లాడారు. డ్రైడే పాటించడం వల్ల దోమల వల్ల సంక్రమించే చికెన్‌గున్యా, ఫైలేరియా, మలేరియా, మెదడు వాపు, డెంగీ వంటి వ్యాధులు అరికట్టవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు నామాల రాజు, ఎఎన్ఎం శివకుమారి, పంచాయతీ కార్యదర్శి రామారావు పాల్గొన్నారు.

పలుగ్రామాల్లో అమరవీరుల వర్ధంతి సభ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలోని దొరమామిడిలో శుక్రవారం సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ అమరవీరుల వర్ధంతి సభ ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు ధర్ముల లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధర్మాన సురేష్ మాట్లాడుతూ పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన అమరవీరుల ఆశయ సాధనకు అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కారం రాఘవ, భారతి, తగరం బాబూరావు, పోతిరెడ్డి సర్పంచి, ఎంపిటిసి సభ్యులు కారం లక్ష్మి, గోవిందరాజులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : మండలంలోని కామయ్యపాలెంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సభకు జిల్లా కమిటీ సభ్యులు వెట్టి సుబ్బన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఈ ఏరియాలో 1973 నుంచి ఆదివాసీల, పేదల పక్షాన పనిచేస్తుందని, ఈ క్రమంలో ఎంతో మంది అమరులయ్యారని, వారి ఆశయాలను మనం ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ డివిజన్ నాయకులు కట్టల నాగేశ్వరరావు, ఘంటసాల వెంకటేశ్వరరావు, కనక నాగన్న ఎస్‌కె.బాబు పాల్గొన్నారు.

గిరిజనుల పోడు భూముల్లో సర్వే

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని వేపుగుంట రెవెన్యూ పరిధిలో ఉన్న 500 సర్వే నెంబరులో 50 ఎకరాలు గిరిజనులు పోడు చేసిన భూములను శుక్రవారం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించినట్లు పోడు భూముల పోరాట కమిటీ నాయకులు తెలిపారు. మండలంలోని బచ్చులేటిగూడెం, దిబ్బగూడెం, కన్నప్పగూడెం ఆదివాసులైన కోయ తెగకు చెందిన గిరిజనులు గత 20 ఏళ్ల నుంచి వేపుగుంట రెవెన్యూ పరిధిలో 500 సర్వే నెంబర్లు గల 50 ఎకరాల గట్టును పోడు కొట్టి కొండని పిండి చేసి పత్తి పంట సాగు చేస్తున్నారన్నారు. సాగు పట్టాల కోసం కమిటీ ఆధ్వర్యంలో ఐటిడిఎ పిఒ, ఆర్‌డిఒ కార్యాలయాల్లో ఆర్ఒఎఫ్ఆర్ క్లెయిమ్స్ ఇచ్చారని చెప్పారు. పలుమార్లు మండల కేంద్రంలో అధికారులకు వినతి పత్రాలు అందించారన్నారు. ఇటీవల మరోసారి గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో టి.నరసాపురం వచ్చిన సమయంలో ఎంఎల్ఎకు వినతిపత్రం అందించగా స్పందించిన ఆయన సర్వే నిర్వహించి సాగు వివరాలు తెలుసుకొని సాగు పత్రాలు ఇవ్వాలని ఆదేశించడంతో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారని నాయకులు తెలిపారు.

యువతేజశ్రీకి అస్సాం సిఐకె విద్యాసంస్థలో సీటు

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలు హైస్కూల్ పూర్వ విద్యార్థి, సూరప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పాతూరు ఆవాస ప్రాంతానికి చెందిన టి.యువతేజశ్రీ అస్సాం రాష్ట్రంలోని ప్రతిష్టాకరమైన సిఐకె విద్యాసంస్థలో ఫుడ్ టెక్నాలజీ సీటు సాధించారు. ఈ సందర్భంగా భీమడోలు హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.పుష్పావతి, ఉపాధ్యాయులు తేజశ్రీని అభినందించారు.

6న విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

పశ్చిమ గోదావరి జిల్లా (ఉమ్మడి) విశ్వబ్రాహ్మణ సంఘం విస్తృత కార్యవర్గ సమావేశం ఈ నెల ఆరో తేదీన భీమవరంలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో సంఘ అధ్యక్షులు నక్క చైతన్య శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి అప్పలభక్తుల శివకేశవరావు (శివశ్రీ) తెలిపారు.

కోర్టు వివాద లే అవుట్లపై సమీక్ష

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

కోర్టు వివాదాల్లో ఉన్న ప్రభుత్వ లే అవుట్‌లపై జెసి అరుణ్ బాబు సమీక్ష నిర్వహించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆయన రెవెన్యూ అధికారులు, వైసిపి నాయకులు, స్థల యజమానులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పేదల ఇళ్ల శ్రీనివాసపురం, లక్కవరం, తాడువాయి, గురువాయిగూడెం, పేరంపేట, ఎ.పోలవరం, అక్కంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన లే అవుట్లపై కోర్టు వివాదాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత వ్యక్తులతో మాట్లాడి కోర్టు వివాదాల పరిష్కారంపై సమీక్ష నిర్వహించామని తెలిపారు.

బాధితులకు టిడిపి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

కార్యకర్తలకు టిడిపి ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ పార్టీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బోరగం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వేదాంతపురానికి చెందిన కలపాల వంశీ ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కింద పడడంతో చెయ్యి విరిగింది. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ అతనిడిని శుక్రవారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అదే గ్రామానికి చెందిన దిర్సిపాం మరియమ్మకు ఆర్థిక సాయం అందించారు.

సమస్యల వలయంలో మండవల్లి

రహదారులపైనే మురుగునీరు
రోడ్ల వెంబడి చెత్తకుప్పలు
పందుల స్వైరవిహారం
పట్టించుకోని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - మండవల్లి

పంచాయతీ అవలంభిస్తున్న గ్రామాభివృద్ధి వ్యతిరేక విధానాలతో గ్రామస్తులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ల వెంబడి చెత్త కుప్పలు పెరిగిపోవడంతో పాటు రహదారులపై దుర్వాసన వెదజల్లే మురుగునీరు నిత్యం ప్రవహిస్తూ ఉంటుంది. పాలకులు, అధికారులు మురుగునీటిలోనే కార్యాలయాలకు వెళ్లి వస్తున్నారే తప్ప మురుగు పోయే చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు, వాహనదారులు స్పష్టం చేస్తున్నారు. మండల కేంద్రమైన మండవల్లి అభివృద్ధిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. దీనికి నిదర్శనమే మండవల్లిలో పేరుకుపోయిన చెత్త, రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు అని వారు బహిరంగంగానే చెబుతున్నారు. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతహి సేవ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడంతో పాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశాయి. రోడ్లపైకి మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, పందుల స్వైరవిహారంపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పంచాయతీ అధికారులకు విన్నవించుకున్నారు. పంచాయతీ అధికారులు పట్టించుకుపోవడంతో జాతీయ రహదారిపై మురుగునీరు ప్రవహించడంతో పాటు రహదారి వెంబడి చెత్తకుప్పలు



రహదారిపై నిలిచిన నీరు

పెరిగిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలు మురుగు నీటిలో నుంచి వేగంగా వెళ్లడంతో మురుగునీరు చింది వాహనదారులపై, పాదచారులపై పడి దుర్వాసన వెదజల్లుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కైకలూరు సందు వద్ద జాతీయ రహదారిపై మురుగునీరు నిత్యం నిల్వ ఉండడంతో భారీ గోతులు ఏర్పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వాపోతున్నారు.


గత 15 రోజులుగా దళిత వాడలో వీధి దీపాలు వెలగకపోవడంతో చీకటిలోనే రాకపోకలు సాగిస్తున్నామని, విష పురుగులు కాటేస్తాయేమోనని భయాందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం



రోడ్లవెంబడి పేరుకుపోయిన చెత్త

చేస్తున్నారు. బట్టలు ఉతుక్కోవడానికి పొలాలు, చెరువుల వద్దకు వెళ్లేందుకు హరిజనవాడ వెనుక ఉన్న పంట కాలువకు గండి పడడంతో రాకపోకలు సాగించడానికి నెలల తరబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్న పంచాయతీ అధికారులు పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .జిల్లా ఉన్నతాధికారులు గ్రామంలో నెలకొన్న సమస్యలపై పర్యటించి సమస్యలు తలెత్తకుండా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పంచాయతీ అధికారులకు దున్నపోతు మీద వాన పడిన చందంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికన్నా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రమైన మండవల్లి అభివద్ధిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకొని గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు, వాహనదారులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు. దీనిపై కార్యదర్శి తోట శ్రీనివాసరావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటానని చెప్పారు.

చింతలపూడి ప్రభుత్వ ఐటిఐలో స్కిల్ హబ్ ప్రారంభం



స్కిల్ హబ్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఎలిజా

ప్రజాశక్తి - చింతలపూడి

నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి ఉద్యోగావకాశాలు కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం నియోజకవర్గంలో స్కిల్ హబ్ కేటాయించిందని ఎంఎల్ఎ ఉన్నమాట్ల ఎలిజా తెలిపారు. అందులో భాగంగా మండలంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో స్కిల్ హబ్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఎలిజా మాట్లాడుతూ ఈ స్కిల్ హబ్ ద్వారా అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సు, ఫిట్టర్ మెకానికల్ అసెంబ్లీ వంటి కోర్సుల్లో 3, 4 నెల శిక్షణ ఇచ్చి ప్రభుత్వ గుర్తింపుతో ధ్రువపత్రాలు జారీ చేయడంతో పాటు ప్రయివేట్ కంపెనీల్లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. రానున్న నెలలో చింతలపూడి నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు మాట్లడూతూ మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం, క్లాస్ రూమ్‌లను శిక్షణా అవసరాలకు తగిన విధంగా ఆధునికీకరించి స్కిల్ హబ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి మధుసూదన్, డిఆర్‌డిఎ జెడిఎం పార్థసారథి, ఎఎంసి ఛైర్మన్ జగ్గవరపు జానకిరెడ్డి, వర్లగూడెం సర్పంచి కె.యువరాజ్, ఎంపిపి చింతలపూడి రాంబాబు, టౌన్ ప్రెసిడెంట్ కె.నాగేశ్వరరావు, గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఎవిఎస్.కృష్ణమోహన్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

జగనన్న హౌసింగ్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తున్నట్లు ఎంపిపి గంజిమాల రామారావు అన్నారు. మండలంలోని అచ్చుతాపురంలో సర్పంచి ఎం.నాగమణి, ఎంపిటిసి సభ్యులు ఎం.కుమారి ఆధ్వర్యంలో తాగునీటి బోరు నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జలజీవన్ మిషన్ ద్వారా జగనన్న హౌసింగ్ కాలనీల్లో 32 లేఅవుట్లు గుర్తించి, రూ.2.62 కోట్లు వెచ్చించి మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఉదయ కుమార్, వైసిపి నాయకులు చిక్కాల దుర్గాప్రసాద్, గుండుమోలు మూర్తి, అచ్యుత గోపి, కొయ్యలగూడెం సొసైటీ అధ్యక్షులు మంతెన సోమరాజు, ఎంపిటిసి సభ్యులు గంట శ్రీను పాల్గొన్నారు.

లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలి


ప్రజాశక్తి - భీమడోలు

మండల పరిధిలో మంజురైన గృహ నిర్మాణాలను ప్రారంభించని వారు త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎంపిడిఒ రాఘవన్ కోరారు. గృహ నిర్మాణాలను ప్రారంభించని లబ్ధిదారులను చైతన్యపరిచేందుకు మండల పరిధిలోని పలు గ్రామాల్లో చైతన్య సదస్సులను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఎంపిడిఒ ఆధ్వర్యంలో శుక్రవారం భీమడోలులో అవగాహనా సద స్సు నిర్వహించారు. శని, ఆదివారాల్లో గుండుగొలనులో, తహశీ ల్దార్ జాన్‌రాజు ఆధ్వర్యంలో తొమ్మిదో తేదీన పొలసానిపల్లిలో, పదో తేదీన పూళ్లలో, 11వ తేదీన అంబరుపేటలో, గృహ నిర్మాణ సంస్థ ఎఇ సతీష్ ఆధ్వర్యంలో 11వ తేదీన దుద్దేపూడిలో, 12న ఆగడాలలంకలో, చెట్టున్నపాడు గ్రామాల్లో అవగాహన సదస్సులను నిర్వహించనున్నారు. భీమడోలులో నిర్వహించిన సదస్సులో ఎంపిడిఒ మాట్లాడుతూ లబ్ధిదారులను చైతన్య పరిచేందుకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, ఒక్కొక్క యూనిట్‌కు సుమారు రూ.50 వేల పైబడి ఆదా చేసే పలు రకాల నిర్మాణ సామగ్రిని ప్రభుత్వం అందిస్తుందన్నారు. నిర్మాణాలు జరిగే లేవుట్లను అభివృద్ధి పరిచేందుకు రూ.16 లక్షలతో అనుసంధాన రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. కొన్ని కల్వర్టుల నిర్మాణాన్ని చేపట్టమన్నామన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ భీమడోలు సహాయ ఇంజనీర్ సతీష్, భీమడోలు సర్పంచి పి.సునీత మాన్ సింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఠాగూర్ పాల్గొన్నారు.

దెందులూరు : ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో త్వరితగతిన నిర్మాణాలు ప్రారంభించాలని దెందులూరు తహశీల్దార్ నాంచారయ్య కోరారు. మండలంలోని గాలాయగూడెం, మేదనరావుపాలెం, శ్రీరామవరం గ్రామాల్లో శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. గృహ నిర్మాణాలు ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికే తొలి ప్రాధాన్యం : ఆళ్ల నాని

ఏలూరు అర్బన్ :దేశానికి వెన్నుముకగా నిలిచే రైతన్న సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధ్యానత ఇస్తున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి, ఏలూరు ఎంఎల్ఎ ఆళ్ల నాని తెలిపారు. మండలంలోని పోణంగి గ్రామానికి చెందిన రైతులు కార్పొరేటర్ దారపు అనూష తేజా, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ కంచన రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని మాజీ ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఆళ్ల నానిని కలిశారు. రెండో పంట అయిన దాళ్వాకు కృష్ణా కెనాల్ ఏలూరు కాలువ నుంచి సాగునీరు విడుదల చేయాలని కోరారు. పోణంగిలో 1200 ఎకరాలతో పాటు ఏలూరు మండలంలోని మొత్తం ఎనిమిది వేలకు పైగా ఎకరాలకు లబ్ధి చేకూరనుందని కోరారు. దీనిపై స్పందించిన ఆళ్ల నాని మాట్లాడుతూ దాళ్వాకు సాగునీరందించేలా కృష్ణా కెనాల్ ఇరిగేషన్ అధికారులు, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌తో చర్చించి సాగునీటి విడుదలకు చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్లు గుడిదేసి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ కంచన రామకృష్ణ పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఆళ్ల నాని

జిల్లాస్థాయిలో రవికిరణ్ ప్రతిభ

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో తమ స్కూల్ విద్యార్థి ప్రథమ స్థానం సాధించినట్లు లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ ప్రిన్సిపల్ బలుసు రఘురామయ్య శుక్రవారం తెలిపారు. కైకలూరు శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాస రచన పోటీల్లో గంట్యాడ రవికిరణ్ ప్రథమ స్థానం సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రవికిరణ్‌ను ప్రిన్సిపల్‌తో పాటు వైస్ ప్రిన్సిపల్ బలుసు సాయిసుమిత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది అభినందించారు.

'సంక్షేమ సారథి జగన్'

ప్రజాశక్తి - ముదినేపల్లి

సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని శ్రీహరిపురం గ్రామ సచివాలయం పరిధిలోని కోమర్రులో శుక్రవారం నిర్వహించిన గడపగడ పకూ మనప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు ఈడే వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

దీక్షారంభ్ ప్రారంభం

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం డిగ్రీ కళాశాలలో శుక్రవారం దీక్షారంభ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి మాట్లాడుతూ 21 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ పి.ముధురాజు మాట్లాడుతూ కళాశాలలో చేరిన విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. కాలేజీకి పర్మినెంట్ ప్రిన్సిపల్‌గా వచ్చిన నిర్మలాకుమారికి లెక్చరర్లు టి.అక్కిరాజు, అనురాధ, డివివి చినసత్యనారాయణ అభినందనలు తెలిపారు.

చింతలపూడిలో మోస్తరు వర్షం

ప్రజాశక్తి - చింతలపూడి

మండలంలో శుక్రవారం ఒక మోస్తరు వర్షం పడటంతో పట్టణంలో డ్రెయినేజీలు పొంగి చిన్నపాటి చెరువును తలపించింది. పాతబస్టాండ్ అలపాటి కాంప్లెక్స్ పరిధిలో సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపై చేరుకోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదర్కొన్నారు. ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని వేరుశెనగ, పత్తి రైతులు చెబుతున్నారు.

సేంద్రియ ఎరువులే మేలు

జీలుగుమిల్లి :వర్జీనియా పొగాకు సాగులో సేంద్రియ పద్ధతుల్లో ఎరువులను వినియోగించాలని వేలం నిర్వహణ అధికారి శ్రీహరి రైతులకు సూచించారు. ములగలంపల్లిలో రైతులకు ఎరువుల వినియోగంపై శుక్రవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. పొగాకు నారుమడులు, ట్రే నారు పెంపకంపై అవగాహన కల్పించారు. వరి పంట సాగు చేసిన భూముల్లో పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిసి ప్రతినిధులు పొగాకు బోర్డు సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ కె.సుధీర్, సిటిఆర్ఐ ఫార్మ్ అసిస్టెంట్ రమేష్, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా సంబరాలు ప్రారంభం

బుట్టాయగూడెం :పోలవరం నియోజకవర్గ స్థాయి క్రీడా సంబరాలను బుట్టాయగూడెం జూనియర్ కాలేజీ మైదానంలో ఎంపిడిఒ కె.వాణి, జెడ్‌పిటిసి సభ్యులు మొడియం రామతులసి, ఎంపిపి కారం రమణ, పంచాయతీ సర్పంచి తెల్లం వెంకాయమ్మ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రత్నాజి, సొసైటీ అధ్యక్షులు ఎ.సత్యనారాయణ పాల్గొన్నారు.

కొయ్యలగూడెం విఆర్ఒ అసోసియేషన్ ఎన్నిక

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

కొయ్యలగూడెం విఆర్ఒ అసోసియే షన్ ఏర్పాటైంది. కొయ్యలగూడెంలో జంగారెడ్డి గూడెం డివిజనల్ విఆర్ఒ అసోసియే షన్ అధ్యక్షు లు రాంబాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నికైంది. అధ్యక్ష కార్యదర్శులుగా టి.ఏసుబాబు, ఎ.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎ.మధుబాబు, సహాయ కార్యదర్శిగా ఎస్ఆర్.ప్రసాద్, కోశాధికారిగా ఎం.కుమార్, సభ్యులుగా పి.రమేష్, కె.రామలక్ష్మి ఎన్నికయ్యారు.

మృతుని భార్యకు బీమా నగదు అందజేత

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లి పంచాయతీ శివారు అన్నవరం గ్రామానికి చెందిన పరసా శ్రీను (32) ఈ నెల మూడో తేదీన బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించాడు. మృతుడు మట్టి ఖర్చుల నిమిత్తం వైఎస్ఆర్ బీమా పథకం కింద తక్షణ సహాయంగా రూ.పది వేలు గ్రామ సర్పంచి నిమ్మగడ్డ కైకమ్మ మృతుని భార్య స్రవంతికి శుక్రవారం అందించారు.

పిడుగుపాటుకు గేదె మృతి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

పిడుగుపాటుకు పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు మండల వ్యాప్తంగా ఈదురు గాలులతో వర్షం కురిసింది. అచ్చుతాపురం గ్రామానికి చెందిన నూజల్ల సోమరాజుకు చెందిన పాడి గేదె పిడుగు పడి మృతి చెందింది. దీని విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని రైతు తెలిపారు. గేదెపై జీవనం సాగిస్తున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని సోమరాజు కోరుతున్నారు.

In the Court of the 1st Additional District Judge (MACT) at Rajamahendravaram, E.G.District
M.V.O.P. No. 375/2022

Between:
Malla Siva Ramakrishna ...*Petitioner*
AND
Vasamsetti Naga Durga Prasad and 2 Others ...*Respondents*

R-2: Lingam Jhansi Rani, W/o. Murali, aged 43 years, Hindu, Female, Owner of the Van bearing reg. No. AP 37 TF 2138, R/o. D.No. 1-100/3, Potlamgudi Street, Gutala Village, Polavaram Mandal, West Godavari District - 534 315, Kovvuru DMC.

The 2nd respondent mentioned above may take notice that the above O.P. filed by the petitioner claiming compensation under M.V. Act, is posted to 06-12-2022 for service of notice to the said 2nd respondent by way of paper publication and hence the 2nd respondent may take notice that he has to attend the Court **at 10.30 A.M. on 06-12-2022** and if he fails to attend the court on the said day, he will be set-exparte and the case will be proceeded further in his absence.

C.RAMA KRISHNA
Advocate for the petitioner
Rajamahendravaram
Dt.03-11-2022

In the Court of the 1st Additional District Judge (MACT) at Rajamahendravaram, E.G.District
M.V.O.P. No. 373/2022

Between:
Boddeti Appala Narasimha Rao ...*Petitioner*
AND
Vasamsetti Naga Durga Prasad and 2 Others ...*Respondents*

R-2: Lingam Jhansi Rani, W/o. Murali, aged 43 years, Hindu, Female, Owner of the Van bearing reg. No. AP 37 TF 2138, R/o. D.No. 1-100/3, Potlamgudi Street, Gutala Village, Polavaram Mandal, West Godavari District - 534 315, Kovvuru DMC.

The 2nd respondent mentioned above may take notice that the above O.P. filed by the petitioner claiming compensation under M.V. Act, is posted to 06-12-2022 for service of notice to the said 2nd respondent by way of paper publication and hence the 2nd respondent may take notice that he has to attend the Court **at 10.30 A.M. on 06-12-2022** and if he fails to attend the court on the said day, he will be set-exparte and the case will be proceeded further in his absence.

C.RAMA KRISHNA
Advocate for the petitioner
Rajamahendravaram
Dt.03-11-2022

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA 357/2019 in EP 96/2012 in OS No.653/2022

బిట్వీన్ ....
మార్నీడి సత్యనారాయణ తండ్రి లేటు కృష్ణమూర్తి, 5వ వార్డు, తాడేపల్లిగూడెం పశ్చిమగోదావరి జిల్లా .... పిటీషనరు/ DHR
1. **గూడా రామచంద్రరావు** తండ్రి రాజారావు, 13వ వార్డు శివాలయం వీధి, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా, 2 నుండి 5వరకు 1stరెస్పాండెంట్ /1st JDR
ప్రపోజెడ్ రెస్పాండెట్స్/ప్రపోజెడ్ JDRS
2. **గూడా సావిత్రి**, భర్త:(లేటు) రామచంద్రరావు, 7వ వార్డు పి & టి కాలనీ, తాడేపల్లిగూడెం,
3. **గూడా శ్రీనివాసరావు**, తండ్రి (లేటు) రామచంద్రరావు, 7వ వార్డు పి & టి కాలనీ, తాడేపల్లిగూడెం
4. **గూడా ఈశ్వరరావు** తండ్రి. (లేటు) రామచంద్రరావు, 7వ వార్డు పి & టి కాలనీ, తాడేపల్లిగూడెం.
5. **గూడా దుర్గ** తండ్రి. (లేటు) రామచంద్రరావు, 7వ వార్డు పి & టి కాలనీ, తాడేపల్లిగూడెం. 2నుండి 5 రెస్పాండెంట్లు/2నుండి JDRS

పైన తెలియజేసిన మొదటి JDR. గూడా రామచంద్రరావు గారు పైన ఉదహరించిన EP.ప్రొసిడింగ్స్ పెండింగ్ లో ఉండగా చనిపోయి నందున పైన తెలియజేసిన 2 నుండి 5 ప్రపోజడ్ JDRS. సదరు రామచంద్రరావు కు లీగల్ వారసులు అయినందున మిమ్ములను ఇ.పి.లో 2 నుండి 5 JDRS. పార్టీలుగా ఇంప్లీడ్ చేయమని పిటీషనరు కోరియున్నందున మీరు ది.10-11-2022 సం॥ తేదిన ఉదయం 10.30 గంటలకు పై తెలియజేసిన వారి కోర్టులో మీరు గాని, మీ తరుపున ప్లీడర్ గాని హాజరై ఆక్షేపణలు ఏమైనా ఉంటే తెలుపవలెను. లేని పక్షంలో మీ పరోక్షంలో కోర్టు వారిచే పరిష్కరించబడును.కావున తెలియజేయడమైనది.

ఇట్లు
పండూరి రామం
పిటీషనరు / DHR తరుపున న్యాయవాది
సెల్:7382083577
తాడేపల్లిగూడెం
తేది:4.11.2022

మహారాజశ్రీ తణుకు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 12/2022

బిట్వీన్:
అవిడి మధుసూదనరావు, S/o. సూరన్న, ఉండ్రాజవరం రోడ్డు జంక్షన్, ఓల్డ్ టౌన్, తణుకు, ప॥గో॥జిల్లా **-వాది**
అండ్
కామన రాధకృష్ణ, S/o. శ్రీ రాంబాబు, డో.నెం. 5-164/1, వెంకటరామ నగర్, పైడిపర్రు గ్రామము, తణుకు మండలము, ప॥గో॥జిల్లా. **-ప్రతివాది**

పై నంబరు దావాలో మీపై వాది ప్రామిశరీ నోటు బాకీ నిమిత్తం దావా చేసియున్నారు. సదరు దావాలో కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపియున్నను అవి అమలు కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 18-11-2022 సం॥ ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

ఈద రామకృష్ణ, అడ్వకేటు
డో.నెం.16-6-1, నల్ల కృష్ణవేణి కాలనీ
తణుకు, ప॥గో॥జిల్లా

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 279/2018

Between:
బైనపాలెపు విజయలక్ష్మి మరియు ఇద్దరు **-వాది**
మరియు
1) బైనపాలెపు వెంకటరమణ
2) జుత్తిగ సాయి సరోజ

Order 5, Rule 20 CPC
ప్రకారం చేస్తున్న పేపరు ప్రకటన

పై నెంబరు దావాలో 1, 2 ప్రతివాదులకు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినా అమలు జరగనందున యీ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావా 1, 2 ప్రతివాదుల హాజరు నిమిత్తం **ది. 06-12-2022 తేదీకి వాయిదా అయి వున్నది.** 1, 2 ప్రతివాదులు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాని పక్షంలో మీ పరోక్షంలో తీర్మానం కాబడునని తెలియచేయడమైనది.

మోగంటి శివకృష్ణ
వాది తరుపు లాయర్
భీమవరం భీమవరం
ది.28-10-2022 సెల్: 9848539039

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 4/2020, O.S. 381/2014

Between:
DHR: పూతినీడి వెంకటేశ్వరరావు
AND
JDRs: గుత్తికొండ సత్యవతి వగైరా
JDR-3: గుత్తికొండ వెంకన్నబాబు, 28 years, Hindu, Male, S/o. late నర్సింహమూర్తి, ఐతంపూడి, ఇరగవరం మండలం, ప॥గో॥జిల్లా (ఏపి), TDMC.
JDR-4: జవ్వాది వేణు, W/o. శివన్నారాయణ, Hindu, Female, 28 years, మోర్త, ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా, (ఏపి), TDMC.

DHR తరపు దాఖలు చేసిన పేపరు ప్రకటన

పై నెంబరు గ్రంథము ది. 16-11-2022వ తేదీన వాయిదా అయివున్నది. సదరు గ్రంథములో JDR-3, JDR-4 రెస్పాండెంట్స్‌కి కోర్టు ద్వారాను, మరియు రిజిష్టర్ పోస్టు ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపినను సదరు నోటీసులు JDR-3, JDR-4 తీసుకోకుండా Avoid అగుచున్నందున పై ప్రకటన ద్వారా తెలియపరుస్తూ **ది. 16-11-2022వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి ఆక్షేపణలు తెలియపర్చుకోవలయును. లేని ఎడల మీకు పరోక్షమున తీర్మానించబడును అని యిందు మూలముగా మీకు తెలియపర్చుడమైనది.

మంగిన శ్రీనివాస మెహర్‌బాబా
తణుకు అడ్వకేట్, తణుకు
ది.31-10-2022 సెల్: 7013318947

పురపాలక సంఘ కార్యాలయం, తణుకు

ఆర్.సి. నం. e-1664603/ఎ1, 2019 ది.03-11-2022

బహిరంగ వేలం

తణుకు పురపాలక సంఘ పరిధిలో ఎన్.హెచ్-16 కు చేర్చి, పురపాలక సంఘ సాధారణ నిధులతో నిర్మించిన శ్రీ యలమర్తి నారాయణరావు చౌదరి పురపాలక సంఘ రవాణా వాణిజ్య సముదాయములోని గ్రౌండ్ ఫ్లోర్‌లో 17 షాపులకు 3 సంవత్సరముల కాలంకు నెలసరి అద్దె విలువలపై లీజుకు ఇచ్చుటకు పురపాలక సంఘ కార్యాలయములో ది. 15-11-2022వ తేదీన ఉదయం గం॥ 11.00 లకు కమిషనరు వారిచే గాని, వారి అనుమతి పొందిన ఇతర అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

వ.నం.	కేటగిరీ	రిజర్వు చేయబడిన షాపు నంబర్లు	వేలంపాట సమయంలో చెల్లించవలసిన డిపాజిట్టు	సాల్వెన్సీ
1	ఎస్.సి	2, 7, 22, 27, 41	5000/-	50,000/-
2	ఎస్.టి	8, 33	5000/-	50,000/-
3	జనరల్	30, 32, 34, 35, 36, 37, 38, 39, 40, 44	10,000/-	1,00,000/-

పై పట్టికలో చూపిన డిపాజిట్టు, సాల్వెన్సీ మరియు రిజర్వు చేయబడిన షాపులకు కుల ధృవీకరణ పత్రములు సమర్పించిన వారిని మాత్రమే పాటలో పాల్గొనుటకు అనుమతించబడును. పాటను వాయిదా లేక రద్దుపరచుటకు ఈ కార్యాలయము అధికారం కలిగియున్నది.

సం/- **కమిషనరు (ఎఫ్.ఎ.సి.)**
తణుకు పురపాలక సంఘం